పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# యేసు మరియు జక్కయ్య



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2014 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



ఒక దినమున యేసు యెరికో పట్టణము గుండా పోతున్నాడు. చాలాకాలం క్రితం ఈ పట్టణము యెహోషువ చేత నాశనము చేయబడింది. ఇప్పుడు ఆ పట్టణము తిరిగి నిర్మించబడగా అనేకమంది ప్రజలు అందులో నివసించారు. వారిలో జక్కయ్య ఒకడు.



బహుశా ప్రజల యొద్దనుండి బలవంతముగా పన్నులు వసూలు చేయడంవలన ప్రజలు జక్కయ్యను యిష్టపడలేదు. పన్ను అంతటిని ప్రభుత్వమునకు అప్పగింపక చాలా ధనమును జక్కయ్య తన వద్ద అక్రమంగా ఉంచుకొన్నాడు.

తాను చేయుచున్న పనివలన అతడు గొప్ప ధనవంతుడయ్యాడు. బహుశా అతనికి చాలా పెద్ద యిల్లు ఉండి ఉండవచ్చు.



కాని జక్కయ్య చాలా పొట్టివాడు.
డబ్బు విషయములో మాత్రం చాలా
గట్టివాడు. మిగతావారిలాగా
అతను ఎత్తు పెరగలేకపోయాడు.





దేవుని కుమారునిగా

తనను ప్రకటించుకొనిన నజరేతు వాడైన యేసు యెరికో పట్టణములో ఉన్నాడని జక్కయ్య తెలుసుకొని ఆయనను చూడటానికి వెళ్ళాడు. అనేకమంది ప్రజలు గూమిగూడి ఉండుటవలన వారందరూ తనకంటె ఎత్తుగా ఉండుటవలన అతను యేసును చూడలేకపోయాడు.



అప్పుడు జక్కయ్య ఒక
ఉపాయమును ఆలోచించి
పరుగెత్తి యేసును
చూచుటకు ఒక మేడి
చెట్టెక్కాడు.


అతడు మేడిచెట్టు మీద కూర్చుని
యేసుకొరకు ఎదురుచూస్తున్నాడు.
చెట్టుకొమ్మల మీద కూర్చోవడం
జక్కయ్యకు సౌకర్యవంతముగా
ఉంది. నేను ఈ చెట్టుమీదనుండి
యేసును స్పష్టముగా
చూడగలుగుతానని అతను
అనుకొని ఉండవచ్చు.

యేసు ఆ చోటుకి వచ్చినప్పుడు
కన్నులెత్తి- "జక్కయ్యా త్వరగా
దిగుము" అని పిలిచినప్పుడు
జక్కయ్య తన చెవులను తానే
నమ్మలేకపోయాడు.





"ఈ దినమున నేను నీ యింట ఉండవలసియున్నది" అని యేసు తనతో చెప్పినప్పుడు జక్కయ్య ఆశ్చర్యపోయాడు. అతడు చెట్టుదిగివచ్చి యేసును చేర్చుకొన్నాడు.

తన యింటికి యేసు వస్తున్నందుకు జక్కయ్య మహా సంతోషముగా ఉన్నాడు. పాపియైన మనుష్యుని యొద్ద బసచేయుటకు వెళ్లాడని కొందరు యేసుపై సణుగుకొన్నారు.





యేసు జక్కయ్యకు ఒక
నూతన జీవితమును
ప్రసాదించాడు. జక్కయ్య
యేసుతో- "ప్రభువా, నా
ఆస్తిలో సగము
బీదలకిచ్చుచున్నాను;
నేను ఎవనియొద్దనైనను
అన్యాయముగా దేనినైనను
తీసికొనినయెడల అతనికి
నాలుగంతలు చెల్లిస్తాను"
అని అన్నాడు.

అందుకు యేసు ఎంతో సంతోషించాడు. ప్రజలు పాపమును విడిచి పరిశుద్ధముగా జీవించాలని ఆయన కోరుకుంటున్నాడు. "నశించినదానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెనని" యేసు చెప్పాడు.



యేసు మరియు జక్కయ్య

ఈ కథను మనము బైబిలులో

లూకా 19వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.